# భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
# తెలంగాణ రాష్ట్ర కమిటీ

పత్రికా ప్రకటన

## ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో అక్టోబర్ 24న
## జంత్రిలో కేంద్రం, ఆంధ్ర, ఒడిశా ప్రభుత్వాలు జరిపిన సంయుక్త కోవర్ట్ దాడికి నిరసనగా
## తెలంగాణలో నవంబర్ 3న బంద్‌ను పాటించండి!

అక్టోబర్ 24 తెల్లవారు జామున జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో సిపిఐ(మావోయిస్టు) కు చెందిన 27 మంది కామ్రేడ్స్ అమరులయ్యారు. నలభై యేళ్ల భారత విప్లవోద్యమ చరిత్రలో ఒకేసారి ఇంత పెద్ద మొత్తంలో నష్టం జరగడం మొదటిసారి. ఇద్దరు రాష్ట్ర స్థాయి నాయకులతో పాటు జిల్లా, ఏరియా స్థాయి నాయకులు, సీనియర్ కామ్రేడ్స్ అధిక సంఖ్యలో అమరులయ్యారు. వీరిలో ఆంధ్ర, తెలంగాణ, ఒడిస్సా, ఛత్తీస్‌గఢ్‌లకు చెందిన కామ్రేడ్స్ వున్నారు. రాష్ట్ర కమిటీకి చెందిన కామ్రేడ్స్ దయ, గణేశ్‌లు; జిల్లా కమిటీకి చెందిన రైను అలాగే గంగాల్, రమేష్, స్వరూప, మున్నా, మధు, మురళి, మమత, రాజేష్, సుధీర్, లత, బుద్రి, శ్వేత, జరీనా, దినేష్, రాజన్న, రాజేష్, రామ్‌కి, మల్లేష్, మూయ, బిర్సు తదితరులున్నారు. ఇంకా గాయపడి పోలీసుల చేతికి చిక్కిన 11 మంది కామ్రేడ్స్‌ను పేర్లు ప్రకటించకుండా చిత్రహింసలు పెట్టి హత్యలు చేస్తూ, మృతుల సంఖ్య 28కి పెరిగినట్లు పోలీసులు ప్రకటిస్తున్నారు. మరో రెండు ఎన్‌కౌంటర్స్‌లో 6గురు చనిపోయినట్లు ప్రకటిస్తున్నాడు. ఇవన్నీ బూటకపు ఎన్‌కౌంటర్ హత్యలే.

ఇది ఖచ్చితంగా కోవర్టు కుట్రనే. పోలీసులకు లొంగిపోయిన వారిని కోవర్టులుగా మార్చుకుని ఒక పథకం ప్రకారం విప్లవకారుల్ని హత్య చేయడం గతం నుండి కొనసాగుతున్నదే. గతంలో 1993లో కత్తుల సమ్మయ్య మొదటిసారిగా, 1997లో జడల నాగరాజులు కరీంనగర్ జిల్లాలో కోవర్టు కుట్రలకు పాల్పడినారు. 2005 సంవత్సరం మార్చి నెలలో నిజాంబాద్ జిల్లాలోని మానాలలో 13 మందిని హత్య చేసిన ఘటన పెద్దది. నల్గొండ జిల్లాలో కోవర్టు సోమ్లా నాయక్ చేత చేయించిన పావురాల గట్టు కోవర్టు ఆపరేషన్ లాంటివి కొన్ని జరిగాయి. భారీ స్థాయిలో కేంద్రం, రెండు రాష్ట్రాల పోలీసులు సమన్వయంతో జరిపిన ఈ కోవర్టు భారీ స్థాయి కుట్రతో జరిగింది. 1998లో కోపర్‌డెంగ్‌లో 13 మంది అమరులైన ఘటన తర్వాత ఎఒబి లో జరిగిన పెద్ద ఘటన ఇది. విప్లవోద్యమంలో చిన్నా పెద్ద ఘటనలు జరగడం, అమరత్వం సంభవించడం సాధారణంగా జరుగుతుంది. కోవర్టులను తయారు చేసి హింస ద్వారానే విప్లవోద్యమాన్ని రూపుమాపాలని భారత దోపిడీ పాలకవర్గాలు కలలు కంటున్నారు. నక్సల్బరీ, శ్రీకాకుళం ఉద్యమాల నుండి నేటి వరకు పాలక వర్గాలు కొన్ని వందల కుట్రలు, కోవర్టులు, దాడులు చేసినా వేలాది మంది విప్లవకారులు అనన్య త్యాగాలతో విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకు వెడుతున్నారు. అణచివేత ప్రతిఘటనను పెంచుతుంది. పీడిత ప్రజల్లో వర్గకసి రగులుకుంటుంది. కుట్రలు, కోవర్టులు విప్లవ పార్టీ చేవను సడలించలేవన్న చారిత్రక సత్యాన్ని మరచిన పాలకులు తగిన మూల్యం చెల్లించక తప్పదు.

మోడి నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రారంభించిన “మేక్ ఇన్ ఇండియా” లాంటి పాలసీలు భారతదేశాన్ని లూటీ చేసి సామ్రాజ్యవాదులకు, బహుళ జాతి సంస్థలకు దోచి పెట్టడానికే. మేక్ ఇన్ ఆంధ్రప్రదేశ్, మేక్ ఇన్ ఒడిస్సా పేర్లతో రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అవే పథకాలను అమలు చేస్తున్నాయి. మోడి నాయకత్వంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం, చంద్రబాబు నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ టిడిపి ప్రభుత్వం, నవీన్ పట్నాయక్ నాయకత్వంలోని ఒడిశా బిజెడి ప్రభుత్వాలు తూర్పుకనుమల్లో ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా బాక్సైట్ గనులు తవ్వడానికి బరి తెగిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశాలలో అత్యధిక ప్రమాణంలో బాక్సైట్ నిక్షేపాలున్నాయి. ఒక్క తూర్పు కనుమల నుండే ఐదు మిలియన్ టన్నుల బాక్సైట్‌ను వెలికి తీయవచ్చు. ఒడిశాలో కొందువాలిమాలి, నియమగిరి, మాలి, దేవమాలి, ఆంధ్ర ప్రదేశ్‌లోని విశాఖ, తూర్పుగోదావరి జిల్లాలలోని ఆదివాసి ప్రజలు ప్రభుత్వ ఖనిజ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. సిపిఐ (మావోయిస్టు) ఆ ఉద్యమానికి మద్దతుగా వుంటూ మిలిటెంట్ పోరాటాలు నిర్వహిస్తున్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ గ్రీన్‌హంట్ – 3వ దశ పేరుతో ఆ ఉద్యమాన్ని అణచడానికి ప్రయత్నిస్తున్నాయి.

ఈ సంవత్సరం మార్చిలో కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విశాఖ పట్నం, కోరాపుట్‌లలో పర్యటించిన తర్వాత ఈ ప్రాంతాల్లో నిర్బంధం తీవ్రతరమయ్యింది. ప్రజలను చంపి ఎన్‌కౌంటర్ అని పోలీసులు ప్రకటిస్తున్నారు. ఒడిశాలో కలహండి, కందమాల్, కోరాపుట్ జిల్లాలు, ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ, తూర్పుగోదావరి జిల్లాలలో వేలాది పోలీసు బలగాలతో ఏరియా డామినేషన్స్, కూంబింగ్ ఆపరేషన్లు, బూటకపు ఎదురుకాల్పులు జరపడం సర్వ సాధారణమై పోయింది. పార్టీ నాయకత్వానికి, ప్రజా నాయకులకు, పిఎల్‌జిఎ కు వ్యతిరేకంగా కోవర్టు ఆపరేషన్లు చేస్తున్నారు. జంత్రిలో జరిగిన కోవర్టు ఆపరేషన్ అందులో భాగమే.

ఆంధ్ర, ఒడిశా సరిహద్దు ప్రాంతం (ఎఒబి) లో ఈ సంఘటన వలన మా పార్టీకి పెద్ద నష్టం జరిగింది. ఇటువంటి ఆటంకాలు మా పార్టీకి కొత్తవి కావు. ఈ నష్టం నుండి మేము తొందరగానే బయట పడ్తాము. తూర్పు కనుమల్లో ఉద్యమాన్ని పురోగమింపజేస్తాం. ఈ కోవర్టు కుట్రకు పాల్పడ్డ అధికారుల మీద తప్పకుండా ప్రతీకారం తీర్చుకుంటాం.

**తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి!**

ఒడిశా రాష్ట్రంలోని మల్కన్‌గిరి జిల్లా జంత్రిలో జరిగిన భారీ కోవర్టు ఆపరేషన్‌కు నిరసనగా నవంబర్ 3వ తేదీన కేంద్ర, రీజినల్ బ్యూరో జరుపతలపెట్టిన బంద్‌ను తెలంగాణలోని అన్ని సెక్షన్ల ప్రజలు (కార్మికులు, రైతులు, మహిళలు, విద్యార్థులు, యువకులు, వ్యాపారులు, ఉద్యోగులు, న్యాయవాదులు, ప్రజాస్వామిక వాదులు) విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాం.

విప్లవాభివందనాలతో,
జగన్,
అధికార ప్రతినిధి,
తెలంగాణ రాష్ట్ర కమిటీ
సీ.పీ.ఐ. (మావోయిస్టు)

అక్టోబర్ 26, 2016

నోట్: అమరుల పేర్లతో కూడిన సూచి విడిగా జతచేస్తున్నాం.

**జంత్రి ఎన్‌కౌంటర్‌లో అమరులైన కామ్రేడ్స్ వివరాలు:**

**రాష్ట్ర కమిటి సభ్యులు:**

1.కామ్రేడ్ దయ – శ్యామల కిష్టయ్య, రామరెడ్డిగూడెం, నల్గొండ జిల్లా

2. కామ్రేడ్ గణేశ్ – బాకూరి వెంకటరమణ, బాకూరి గ్రామం, విశాఖపట్నం జిల్లా

**డివిజన్ కమిటి సభ్యులు:**

1. కామ్రేడ్ రైను – జులుమూరి శ్రీనుబాబు, తూర్పుగోదావరి జిల్లా, 3వ కంపెనీ కమాండర్, కామ్రేడ్ ఆజాద్‌తో పాటు అమరుడైన ఆనంద్ సోదరుడు.

**ఏరియా కమిటి సభ్యులు:**

1. కామ్రేడ్ మధు – ఐనపల్లి దాసు, పల్లంగి గ్రామం, దేవరపల్లి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా

2. కామ్రేడ్ మమత (సురేష్ సహచరి) – బోదు కుందనాలు, శ్రీకాకుళం జిల్లా

3. కామ్రేడ్ లత – భారతి (దుబాసి శంకర్ సహచరి), సిద్ధిపేట (మెదక్) జిల్లా

4. కామ్రేడ్ హరి, మురళి – వేములపల్లి సింహాచలం – పిరిడి దగ్గర గ్రామం, విజయనగరం జిల్లా

5. కామ్రేడ్ స్వరూప, రింకి (నియమగిరిలో అమరుడైన కామ్రేడ్ రవి సహచరి) – కామేశ్వరి, ఎపిఎస్‌ఆర్‌టిసిలో కండక్టర్‌గా చేసింది.

6. కామ్రేడ్ మున్నా, అక్కిరాజు హరగోపాల్ (ఆర్‌కె) కొడుకు

7. కామ్రేడ్ బిర్సు(చలపతి గార్డు) – గామెపల్లి కేశవరావు, తాళ్లపాలెం గ్రామం, విశాఖ జిల్లా

**ఇతర కామ్రేడ్స్ :**

1.కామ్రేడ్ గంగాల్– పీ.కే.ఎమ్. ప్రభాకర్– రంగారెడ్డి జిల్లా

2. కామ్రేడ్ శ్వేత – పెదబయలు, విశాఖ జిల్లా

3. కామ్రేడ్ బుద్రి (సాకేత్ దళం సభ్యురాలు) – దండకారణ్య ప్రాంతానికి చెందిన కామ్రేడ్

4. కామ్రేడ్ మురాయ్ – దండకారణ్య ప్రాంతానికి చెందిన కామ్రేడ్

5. కామ్రేడ్ రామ్‌కి – దండకారణ్య ప్రాంతానికి చెందిన కామ్రేడ్

6. కామ్రేడ్ మల్లేశ్

7. కామ్రేడ్ బెంగాలి సురేష్

8. కామ్రేడ్ రాజన్న

9. కామ్రేడ్ సుధీర్

10. కామ్రేడ్ లత

11. కామ్రేడ్ బీమాల్, రాజేష్ – కిష్టారం, డికె. సిఆర్‌సి –1 కంపెనీ కామ్రేడ్.

12. కామ్రేడ్ రమేష్–మర్రిగెట్టాపల్లి–మల్కన్‌గిరి

13. ఎర్రాలు–దక్షిణ బస్తర్

14. జ్యోతి–విశాఖపట్నం

15. రూపి– కోరాపుట్

16. దినేష్–

17. కా. జరీనా– దండకారణ్యం–బైరంగాడ్

గాయపడి దొరికిన వారిలో మరో ముగ్గురు కామ్రేడ్స్ తర్వాత హత్య చేయబడ్డారు. వీరి పేర్లు ప్రకటించలేదు.